క్లుప్తంగా

యథేచ్ఛగా మాంసం విక్రయాలు



ఏలేశ్వరంలో బహిరంగంగా మాంసం విక్రయిస్తున్న వ్యాపారులు

ఏలేశ్వరం: మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం మాంసం విక్రయాలు యథేచ్ఛగా జరిగాయి. నిబంధనల ప్రకారం రిపబ్లిక్ డే రోజున మాంసం విక్రయాలు నిషేధం. కాగా ఆదివారం కావడంతో మాంసం వ్యాపారులు యథేచ్ఛగా విక్రయాలు చేశారు. మండలంలోని లింగంపర్తిలో పాటు ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో పలు చోట్ల మాంసం విక్రయాలు బహిరంగంగా జరిగినా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

150 మందికి వైద్య పరీక్షలు



కిర్లంపూడిలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కిర్లంపూడి: స్థానిక వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద శనివారం శ్రీమ్ అపర్ణాసేవా ట్రస్ట్ చైర్మన్ ఆకొండి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఉచిత మెగా హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. పిఠాపురానికి చెందిన వీరభద్ర హోమియో క్లినిక్ వైద్యులు బత్తుల సూర్యపవన్‌రామ్, దొండపాటి నాగమనోజ్ఞ 150 మందికి బీపీ, చర్మవ్యాధులు, కీళ్లవాతం తదితర సమస్యలతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భరతమాతకు ప్రత్యేక పూజలు



ప్రత్తిపాడులో భరతమాతకు పూజలు చేస్తున్న ముక్కు సుబ్రహ్మణ్యం

ప్రత్తిపాడు: భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) ఆధ్వర్యాన ప్రత్తిపాడు మునసబు గారి రామాలయంలో ఆదివారం భరతమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్రాంత ఎంఈఓ ముక్కు సుబ్రహ్మణ్యం భరతమాత చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా అధ్యక్షతన కాకినాడ జిల్లా ప్రతినిధుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర బీకేఎస్ ప్రతినిధి యల్లపు సూర్యనారాయణ, జిల్లా కోశాధికారి కంపరపు నాగేశ్వరరావు, దొడ్డిపట్ల సోమన్నదొర, శింగిలిదేవి సత్తిరాజు, అప్పారావు, మహిళా ప్రముఖ్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల అందజేత



ఎస్.అన్నవరం జెడ్పీ హైస్కూల్‌కు ఫ్యాన్లు అందజేస్తున్న అలయన్స్ క్లబ్ ప్రతినిధులు

తుని రూరల్: ఎస్.అన్నవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అలయన్స్ క్లబ్ నాలుగు సీలింగ్ ఫ్యాన్లను అందజేసింది. ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కోరుకొండ సత్యనారాయణ, అంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం వెంకటేశ్వరరావుకు ఫ్యాన్లను అందజేశారు. ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, ప్రతినిధులు కుసుమంచి సత్యనారాయణ, నూకయ్యశెట్టి, నామాన రవి, నెల్లిపూడి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో సంఘ అధ్యక్షుడిగా రాజేష్



నూతన కార్యవర్గాన్ని సత్కరిస్తున్న వీఆర్వోలు

ప్రత్తిపాడు: మండల గ్రామ రెవెన్యూ అధికారుల (వీఆర్వో) సంఘ అధ్యక్షుడిగా రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం సాయంత్రం వీఆర్వోల సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా డి.లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా వి.గుర్రాజు, కోశాధికారులుగా పద్మిని, కాసులమ్మలతో పాటు మరో పది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని మండల వీఆర్వోలు పూలమాలతో సత్కరించారు.



గండేపల్లిలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు



తునిలో జెండాను ఆవిష్కరిస్తున్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు



ఏలేశ్వరంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న దృశ్యం



కిర్లంపూడిలో జెండా వందనం చేస్తున్న అధికారులు

త్రివర్ణ పతాకం రెపరెపలు

- వైభవంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

భారత గణతంత్ర వేడుకలు తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో ఆదివారం వైభవంగా జరిగాయి. గ్రామగ్రామాన జాతీయ పతాకం రెపరెపలాడింది. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



కోటనందూరులో జాతీయగీతంపై ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు



కాకినాడ పీఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అన్నవరం దేవస్థానం సత్యరథం



శంఖవరంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ ఎస్ఎస్ శర్మ

తుని: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎం.వెంకటరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో నిర్వహించిన వేడుకలకు తుని తహసీల్దార్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక గణపతినగర్ మున్సిపల్ పార్కులో సిటీ వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని సిటీ వాకర్స్‌క్లబ్ తుని శాఖ అధ్యక్షుడు లోకారెడ్డి అప్పారావు, డిప్యూటీ గవర్నర్ సోమేశ్వరరావు ఆవిష్కరించారు. వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు కుచ్చర్లపాటి భీమరాజు, ఎం.శివ, ఎస్.రాజు, వెంకటేష్, ఆర్ఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సూర్యనారాయణ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎంఈఓ అబ్బాయి, వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి, సాదే లోవరాజు పాల్గొన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఎం.సత్యనారాయణ జాతీయజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటనందూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటనారాయణ అంబేడ్కర్, మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈఓ రామశేఖర్, ఇతర అధికారులతో కలిసి జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై రామకృష్ణ జాతీయజెండాను ఎగురవేశారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రామ సచివాలయాల్లో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ లగుడు శ్రీనివాసు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రౌతులపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నరేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: మండలవ్యాప్తంగా గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ జె.చిరంజీవి, ఎంపీడీఓ హెచ్.హరికృష్ణ, ఏఓ జోకా అమృత, హెచ్‌సీ నాగళ్ల వెంకట రమణ తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంపీపీ తోట రవి, ఏపీఎం వేదకుమారి, ఎంఈఓలు టి.జోసెఫ్, ఎం.చిరంజీవి పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో ఇన్‌చార్జి మెజిస్ట్రేట్ ఎం.ప్రసన్న కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ బి.సూర్యఅప్పారావు, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎక్సైజ్ సీఐ పి.శివప్రసాద్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ వి. రాజబాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, ఎంపీటీసీ సీంద్రపు భాస్కరరావు, సచివాలయాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొండంగి: పెరుమాళ్లపురం జెడ్పీ హైస్కూల్‌లో గణతంత్ర వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కాకినాడలో నిర్వహించిన గణతంత్ర వేడుకల పరేడ్‌లో మండలంలోని కేజీబీవీ బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థినులను జిల్లాకలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేకంగా అభినందించారని ప్రిన్సిపాల్ రాజేశ్వరి తెలిపారు. మండలంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలకు దివీస్ ల్యాబోరేటరీస్‌కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ నుంచి దివీస్ కంపెనీ ప్రతినిధులు ఆర్.సుధాకర్, బి.వాసుబాబు ఉత్తమ సేవా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు.

తుని రూరల్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ ఆఫీసులో ఏఓ శేషగిరి, సర్కిల్ ఆఫీస్‌లో సీఐ చెన్నకేశవరావు, లోవ దేవస్థానంలో ఈఓ పి.విశ్వనాథరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో హెచ్‌ఎంలు త్రివర్ణపతకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, వైస్ ఎంపీపీలు చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, చిటికెల సత్యవతి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, హెచ్‌ఎంలు, అధికారులు పాల్గొన్నారు.

గండేపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ చలగళ్ల దొరబాబు అధికారులతో కలిసి జెండాను ఎగురువేశారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై యువి శివ నాగబాబు జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది జెండా వందనం చేశారు.

గోకవరం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సాయిప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఎం.గోవిందు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై పవన్‌కుమార్, ఆర్టీసీ బస్టాండ్‌లో డీఎం యు.రామన్నదొర జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శంఖవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్ఎస్‌శర్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ పర్వత రాజుబాబు, అధికారులు గౌరవ వందనం చేశారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణతంత్రం దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో విజేతలకు ఎంపీపీ బహుమతులు అందజేశారు. ఎంఈఓ ఎస్‌వీ రమణ, మాజీ జెడ్పీటీసీ ఈగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ



తుని ఎంపీడీఓ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

రత్నగిరిపై ఘనంగా వేడుకలు



రత్నగిరిపై గణతంత్ర వేడుకల్లో ప్రసంగిస్తున్న ఈఓ సుబ్బారావు

అన్నవరం: రత్నగిరిపై వీరవేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఈఓ వీర్ల సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా ఈఓ ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడారు. దేవస్థానం ఉద్యోగులు భక్తుల పట్ల సేవా భావంతో వ్యవహరించాలని కోరారు. దేవస్థానం స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది జాతీయ పతాకానికి వందనం చేశారు. సత్యదేవ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, హైస్కూల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాకినాడ పీఆర్ కాలేజీ మైదానంలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో అన్నవరం దేవస్థానం సత్యరథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేవస్థానం ఈఓ, ఆలయ వేదపండితులు, స్మార్త ఆగమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకులకే ప్రజల ఆదరణ



కిర్లంపూడి హైస్కూల్‌లో రిఫరీ, విశ్రాంత సైనిక ఉద్యోగులను సత్కరిస్తున్న ముద్రగడ గిరిబాబు

కిర్లంపూడి: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వ్యక్తులను ప్రజలు ఆదరిస్తారని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం సాయంత్రం ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన సైనికోద్యోగులు బందిల నగేష్, అతికంశెట్టి అనిల్, అంతర్జాతీయ ఖోఖో పోటీలకు రిఫరీగా వ్యవహరించిన కర్రి శ్రీనివాస్‌ల సన్మాన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు కొంత సమయాన్ని సమాజసేవకు కేటాయించాలని సూచించారు. యంగ్ మెన్స్‌క్లబ్ చైర్మన్, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో బందిలి నగేష్, అనిల్, శ్రీనివాస్‌లను ముద్రగడ గిరిబాబు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, ఫిజికల్ డైరెక్టర్ పట్టాభి, చల్లా సత్యనారాయణ, బి.శ్రీనివాసరావు (లంబా), శరకణం సంతోష్, ఆళ్ల రామశివ, శ్రీనివాసరావు, రాపేటి పెద్ద తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా గోవిందు



తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న గోకవరం ఏఎస్సై శ్రీనివాస్, గోకవరం ఎంపీడీఓ గోవిందు

గోకవరం: స్థానిక ఎంపీడీఓ ఎం.గోవిందు తూర్పుగోదావరి జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఎంపీడీఓ గోవిందును ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ అభినందించారు. అలాగే గోకవరం పోలీస్‌స్టేషన్ ఏఎస్సై శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు.

సేవకు ప్రతిరూపమే లయనిజం



ప్రత్తిపాడులో పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ జిల్లా గవర్నర్ ప్రసాద్, ఉషారాణి

ప్రత్తిపాడు: ఎల్లలు లేని సేవకు ప్రతిరూపమే లయనిజమని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ప్రొఫెసర్ ఎస్‌వీబీఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. స్థానిక మినర్వా ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి లయన్స్ క్లబ్ చార్టర్ నైట్ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ సేవలను మరింత విస్తృతం చేయాలన్నారు. లయనిజం ఆశయాలను వివరించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఇంజనీర్ మోహన్, పూర్వపు జిల్లా గవర్నర్ డి.రాఘవేంద్రరావు, రీజియన్ చైర్‌పర్సన్ వై.రామకృష్ణ, జోన్ చైర్‌పర్సన్ భరద్వాజ్, ఏడిద రెడ్డినాయుడు, ఇందన ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

చీరలు, దుప్పట్ల పంపిణీ

ప్రత్తిపాడులో మహిళలకు చీరలు, పురుషులకు దుప్పట్లను ఆదివారం లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ ప్రొఫెసర్ ఎస్‌వీబీఎస్ఎస్ ప్రసాద్, జిల్లా ప్రథమ మహిళ ఉషారాణి పంపిణీ చేశారు. వీటిని అరకు గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కొల్లాబత్తుల వేణుగోపాలచారి సమకూర్చారు. కార్యక్రమంలో మినర్వా విద్యాసంస్థల ఫౌండర్ డీవీఎస్ రమేష్‌రాజు, కె. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు



(కుడి నుంచి ఎడమ వైపు) జిల్లా కలెక్టర్ షణ్మోహన్ నుంచి అవార్డులు స్వీకరిస్తున్న ప్రత్తిపాడు ఎక్సైజ్ ఎస్సై పున్నం వంశీరామ్, ఏలేశ్వరం గ్రంథాలయాధికారి సత్యనారాయణ, తుని ఎంపీడీఓ సాయి నవీన్, ఏలేశ్వరం మండల ఏఓ జ్యోతి, తామరాడ హైస్కూల్ ఉపాధ్యాయుడు బావిశెట్టి లక్ష్మీనారాయణ, గండేపల్లి ఎంపీడీఓ నాతి బుజ్జి, అన్నవరం దేవస్థానం సూపరింటెండెంట్ భాస్కర్

తుని రూరల్/తొండంగి/ఏలేశ్వరం/కిర్లంపూడి/అన్నవరం/జగ్గంపేట/ప్రత్తిపాడు/గండేపల్లి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లోని పలువురు ఉద్యోగులు, అధికారులు ఉత్తమ సేవా పురస్కారాలు పొందారు. ఈ మేరకు ఆదివారం కాకినాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి నరసింహనాయక్ చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. పురస్కారాలు పొందిన వారిలో తుని ఎంపీడీఓ కె.సాయి నవీన్, తొండంగి మండలం ఏవీ నగరం పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ పీఎస్ఎస్ మూర్తి, స్టాఫ్ నర్సు పి.విజయకుమారి, తహసీల్దార్ మురార్జీ, ఏలేశ్వరం గ్రంథాలయాధికారి కవికొండల సత్యనారాయణ, ఏలేశ్వరం మండల వ్యవసాయాధికారి బి.జ్యోతి, కిర్లంపూడి మండలం తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సివిక్స్ ఉపాధ్యాయుడు బావిశెట్టి లక్ష్మీనారాయణ, అన్నవరం దేవస్థానం సూపరింటెండెంట్ పీవీఎస్ఎస్ భాస్కర్, జగ్గంపేట సీఐ వైఆర్కే శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఏఈ మాధురి, ప్రత్తిపాడు ఎక్సైజ్ ఎస్సై పున్నం వంశీరామ్, గండేపల్లి ఎంపీడీఓ నాతి బుజ్జి ఉన్నారు. కాగా ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న ఉద్యోగులకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న జగ్గంపేట ఎలక్ట్రికల్ ఏఈ మాధురి



డీఎంఅండ్‌హెచ్ఓ నరసింహనాయక్ నుంచి అవార్డులు స్వీకరిస్తున్న ఏవీ నగరం హెల్త్ సూపర్‌వైజర్ పీఎస్ఎస్ మూర్తి , ఏవీ నగరం పీహెచ్‌సీ స్టాఫ్ నర్సు విజయకుమారి

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

సామర్లకోట: వీకే రాయపురం గ్రామానికి చెందిన భార్యభర్తలు ఆదివారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం సామర్లకోట వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో కాకినాడ రోడ్డులో వీకే రాయపురం సమీపంలోని పెట్రోలు బంకు వద్ద రాజమహేంద్రవరం నుంచి కాకినాడ వెళుతున్న లారీ వెనుక నుంచి ఢీ కొంది. దాంతో ఆ గ్రామానికి చెందిన పప్పుల శ్రీను, అతని భార్య తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108లో కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.